# ఈవారం గ్రహబలం

## 3-4-1966 నుండి 9-4-1966 వరకు

రచన : డి జస్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్-20 ఫోన్: 88115

### మేషం

(అశ్వని భరణి కృత్తిక 1)

ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితిమీకు చాలా అనుకూలమైనదిగా మారగల సావకాశం ఉంది. ఏదోరీతిగా అధికమైన మొత్తాలలో మీ చేతికి డబ్బుఅందటమూ తద్వారా మీరుయిదివరలో చేసినకొన్ని బాకీలను తీర్చివేయటమేకాక కొంత భాగము మీ భవిష్యదవసరాలకోసం మిగుల్చుకొనటమూకూడా జరుగగలవు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు పురోగతిని సూచిస్తూండగలవు కోర్టుకుసంబంధించిన విషయాలలోనూ సౌక్యులేవన్ లోనూమాత్రం తగు జాగ్రత్త అవసరం మీ కుటుంబవాతావరణం ఈ వారంలో మీకు అన్ని విధాల అవసరాన్ని అందీయగలదిగా ఉంటుంది వారమధ్య భాగంలో మీరేదైనా శుభవార్తల సందర్శించగలుగుతారు. మీరు తలపెట్టిన కార్యక్రమాలాపాలన్నింటిలోనూ మీ బంధు మిత్రులనిపోయి సహకారాలు లభించగలవు ఈ వారమంతా మీరు ఉత్సాహవంతులుగానే కనబడతారని చెప్పవచ్చు మొదటి రోజున మీరుచేసిన ప్రయత్నాలకు కొన్ని ఆటంకాలు ఏర్పడినప్పటికీ మీరేమీ నిరాశచెందవలసిన పనిలేదు. సమాజంలో ఉన్నత స్థాయిని పొందించుకున్న మిత్రులు కొందరు మీకు అనేకవిధాలా తోడ్పడగలుగుతారు. ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది.

### వృషభం

(కృత్తిక 2 3,4 రోహిణి, మృగశిర 1 2)

ప్రస్తుతకాలం మీకుచాలా అనుకూలమైనదే అని చెప్పటంలో ఏ మాత్రమూ సందేహంలేదు. కాని ప్రథమార్ధభాగం కంటె ద్వితీయార్ధభాగమే మీరు తలపెట్టిన కార్యక్రమాలాపాలలో మీకు విజయాన్ని సాధించిపెట్టగలదిగా ఉంటుంది ప్రథమార్ధభాగంలో మీరుచేసే ప్రయత్నాలు వెంటనేఅనుకూలించకపోయినా మీకే విసుగూనూ అవజయం కల్గదని మాత్రం నిశ్చయంగా చెప్పగలము. ఈ వారంలో మీ ఆరోగ్యంచాలా సంతృప్తికరంగానే ఉంటుంది. సమాజంలో తగిన సంతటి గౌరవము లభిస్తూనేఉంటాయి మీ ఆర్థిక పరిస్థితి చాలా సంతృప్తికరంగానే దని మీరు అనుకోగలుగుతారు. ఈ వారపు ద్వితీయార్ధభాగంలో అధికమైన మొత్తాలలో మీ చేతికి డబ్బుఅందటమూ దానిలో కొంతభాగమైన మీరు తమ వస్తువులకోసం నిలువ చేసుకొనటమూ జరుగగలవు. ప్రథమార్ధభాగంలో మీ కుటుంబవాతావరణం సహకారాల నిమిత్తంగానీ మీ వ్యాపార నిమిత్తంగానీ కొన్ని విలువైన వస్తువులను కొనుగోలు చేయటం జరుగవచ్చు కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ సౌక్యులేవన్ లోనూ తగు జాగ్రత్త అవసరం మీ కుటుంబవాతావరణం ఈవారంలో మీకుసామాన్యమైన సంతృప్తినిమాత్రమే యివ్వగల్గుతుంది. ప్రథమార్ధభాగంలో మీ కుటుంబమందలి వ్యక్తులఆరోగ్యంలో లోపం కలుగకుండా జాగ్రత్త పడటం అవసరం.

### కన్య

(ఉత్తర 2,3 4, హస్త, చిత్త 1,2)

ఈ వారంలో మీ ఆర్థిక పరిస్థితి మీకు చాలా సంతృప్తినిగల్గించేదిగా ఉంటుందని చెప్పనేలేదు. అంతేగాక మీరీ విషయంలోకొంతయినా మెరుగుగా ఉన్నట్టు మీరు భావించగల్గుతారు. మీరు తలపెట్టిన కార్యక్రమాలాపాలలో కొన్నింటిలోనయినా ఈ వారపు ప్రథమార్ధభాగంలో మీకు విజయం కల్గుతుంది. అయినప్పటికీ మీరు యితరులతో సంప్రదింపులు జరిపేటప్పుడు మీరు చాలా జాగ్రత్తవహించి ఉండటమే అవసరంకాగలదు. ద్వితీయార్ధ భాగంలో మరల మీరు కొంత ఆర్థిక యిబ్బందికి గురికావటం జరుగవచ్చు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో యిదివరలోకంటె ఏ కొంతయినా అభివృద్ధినే సూచించగలదిగా ఉంటాయని చెప్పవచ్చు. సౌక్యులేవన్ లో విజయమే సూచింపబడుతోంది కోర్టుకు సంబంధించిన విషయాలలో మాత్రం చాలా జాగ్రత్త వహించియుండటమే అవసరం ఈ వారపు ప్రథమార్ధభాగంలో మాత్రమే మీ కుటుంబవాతావరణం మీకు మనశ్శాంతిని ఆనందాన్ని అందీయగలదిగా ఉంటుంది. మీ పైన ఉన్న బాధ్యతలను నిర్వహించటంలోనే ద్వితీయార్ధభాగం గడచిపోవటంవల్ల ఆ సమయంలో మీ మనస్సు కొంత చికాకును పొందటం జరగవచ్చు యంత్ర పరికరాలవల్ల మీ శరీరానికి హాని కలుగకుండామా. మీఆరోగ్యంలో లోపం కలుగకుండామా తగుముందు జాగ్రత్తలు తీసుకొనటం అవసరమే కాగలదు.

### సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ఈవారపు ప్రథమార్ధభాగంలో మీరు తలపెట్టిన కార్యక్రమాలాపాలు మీరు అనుకున్నంతటి శుభఫలితాలను అందజేయలేక పోవచ్చు అయినా మీరు నిరాశ చెందవలసిన అవసరంలేదు. ద్వితీయార్ధ భాగంలో తలపని తలపంపుగా ఉన్నత స్థాయిగల వ్యక్తుల సహకారం లభించటమూ దాని ఆధారంతో మీరు మీకార్యకలాపాలలో ముందడుగు వేయటమూ జరుగగలవు. ఏది ఎలా ఉన్నా శ్రమించి పనిచేయవలసిన అవసరం మాత్రం తప్పక పోవచ్చును. మీరీవారంలో ఎవ్వరికీ ఏ విధమైన సంప్రదింపులు జరిపినా చాలా జాగ్రత్తవహించి యుండటమే అవసరం అలాగే మీ ఆరోగ్యంలో లోపంకలుగకుండా కూడా తగుముందు జాగ్రత్తలు తీసుకోవలసియుంటుంది. ఈ వారపు ప్రథమార్ధభాగంలో మీరు కొంత ఆర్థిక యిబ్బందికి గురికాకతప్పదనే అనిపిస్తున్నది. మీ ముఖ్యావసరాలకోసం మీరు మీ పరిచయస్థులనుండి మీ కవసరమైన డబ్బును చేబదులుగా తీసుకొనటం జరుగవచ్చు కాని ద్వితీయార్ధభాగంలో మీ కవసరమైన డబ్బు మీకు లభించడంవల్ల మీ యిబ్బందులు తొలగిపోగలవు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలోని చిక్కు పరిస్థితులను మీరు తగినట్లుగా పరిష్కరింపదగలుగుతారని చెప్పవచ్చు కోర్టుకు సంబంధించిన విషయాలలోనూ సౌక్యులేవన్ లోనూ తగు జాగ్రత్త అవసరం మీ కుటుంబ వాతావరణం ఈవారంలో మీకుసామాన్యమైన సంతృప్తినిమాత్రమే యివ్వగల్గుతుంది. ప్రథమార్ధభాగంలో మీ కుటుంబమందలి వ్యక్తులఆరోగ్యంలో లోపం కలుగకుండా జాగ్రత్త పడటం అవసరం.

### తుల

(చిత్త 3 4. స్వాతి. విశాఖ 1.2 3)

ఈ వారము తా ఏదోవిధంగా మీకు అనుకూలమైన వాతావరణాన్నే ఏర్పాటు చేస్తుందని చెప్పవచ్చు. మీరీ వారంలో తలపెట్టిన కార్యక్రమాలాపాలన్నీ విజయవంతమే కాగల్గుతాయి. కాని ఈ వారపు ప్రథమార్ధభాగంకంటె ద్వితీయార్ధభాగమే అనేకవిధాల అనుకూలంగా ఉండగల్గుతుంది. ప్రథమార్ధ భాగంలో తలపెట్టిన కార్యక్రమాలు ఏకారణాల వల్లనైనా ద్వితీయార్ధభాగానికివాయిదా వేయబడటం జరుగవచ్చు. ఉన్నతస్థాయిని సంపాదించుకున్న స్నేహితులు కొందరు మీకనేక విధాల సహాయపడటానికి ముందుకు వస్తారనటంలో సందేహం లేదు. మీ ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉంటుంది. ఈ వారంలో మీరు ఎక్కువ సమయాన్ని ఇంటివద్దగడపలేకపోతారు. ప్రథమార్ధభాగంలో మీకే మాత్రం విశ్రాంతి లభించకపోవచ్చు. ద్వితీయార్ధ భాగం మాత్రం కుటుంబ వాతావరణాన్ని సుఖదాయకంగానే చేయగల్గుతుంది. మీ అవసరాలన్నింటి లోనూ మీ బంధుమిత్రులు మీకు తోడ్పడతారనటంలో సందేహంలేదు. ఈ వారపు ప్రథమార్ధభాగంలో కొన్ని తప్పనిసరి ఖర్చులు ఎదురైనప్పటికీ మీ ఆర్థిక పరిస్థితి మీకు సంతృప్తినియగలదిగా ఉంటుదనే చెప్పవచ్చు. వ్యాపారంలో లాభాలు కొంతవరకు మీరుపొందగలరు. మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు అభివృద్ధినే సూచించగలదు. కోర్టుకు సంబంధించిన విషయాలలో తగు జాగ్రత్త అవసరమే అవుతుంది. సౌక్యులేవన్ ద్వితీయార్థం భాగంలో విజయవంతంకాగలదు. మీకుటుంబవాతావరణం సర్వసాధారణంగా మీ మనస్సుకు ఆనందోత్సాహాలను అందీయగలదిగానే ఉంటుంది. మీ బంధుమిత్రులు మీరుతలపెట్టిన కార్యక్రమాలాపాలన్నింటిలోనూ మీకు తోడ్పడగలరు.

### కుంభం

(ధనిష్ఠ 3,4, శతభిషం. పూర్వాభాద్ర 1,2 3)

ఈ వారంలో మీరేముఖ్య కార్యక్రమం తలపెట్టినా దానికి ఏదోవిధంగా ఆటంకమేర్పడే సూచనలే కనబడుతున్నాయి. ఈ వారంలోని మొదటి రోజూ, చివరిరోజూ మాత్రమే మీకు అనుకూల ఫలితాలను యివ్వగలవిగా ఉంటాయి. కాని మీ ముఖ్య కార్యక్రమాలాపాలన్నింటిని వచ్చే వారానికి వాయిదా వేయటం సర్వవిధాల శ్రేయస్కరం మీరీవారంలో మీఆరోగ్యం విషయంలో కూడా తగు జాగ్రత్తవహించవలసి యుంటుంది. మీ ఆర్థిక పరిస్థితి మీకు పూర్తిగా సంతృప్తినీయగలదిగాఉంటుందని చెప్పేపనేమీ లేదు. వారమధ్యలో మీరుకొంత డబ్బుయిబ్బందికి గురికాక తప్పదనే అనిపిస్తున్నది. కాని దవాభావం కారణంగామీకార్యక్రమాలు సలిచిపోవటం మాత్రం జరుగదని చెప్పవచ్చును. మీవృత్తి వ్యాపార, ఉద్యోగాలలో ఏర్పడిన చిక్కు పరిస్థితులను మీరు వారాంతానికి సరిదిద్ద గలుగుతారు కోర్టుకు సంబంధించిన విషయాలూ, సౌక్యులేవనూ లాభకరం కాజాలవు. మీపైన ఏవో బరువు బాధ్యతలు ఉండటంవల్ల మీరీ వారంలో ప్రశాంతంగాఉండలేకపోతారు వారాంతంలో మీకేవైనా శుభవార్త లందవచ్చు.

### మీనం

(పూర్వాభాద్ర 4. ఉత్తరాభాద్ర. రేవతి

కుటుంబవాతావరణం మీకీవారంలో సామాన్యమైన సంతృప్తిని మాత్రమే అందజేయగలుగుతుంది. ప్రథమార్ధ భాగంలో మీ కుటుంబమందలి వ్యక్తులు మీతో అన్ని విధాలా సహకరించటంవల్ల మీ మనస్సుకు ఆనందోత్సాహాలు లభించగలవు కాని ద్వితీయార్ధభాగంలో మీ పిల్లల ఆరోగ్యంలో లోపంకలగటంవల్ల మీరు కొంతదిగా ఆందోళన చెందటం జరుగవచ్చు. ఈ వారంలో మీమిత్రుల వల్ల మీరు ఆశించినంతటి సహాయం లభించకపోవటమే. ఈ వారంలోని మొదటి నాల్గురోజులూ మీకు ఆర్థికంగా సవిధమైన యిబ్బందిని కల్గించకుండానే గడచిపోతాయి. కాని ద్వితీయార్ధ భాగంలో మీరు ఎదురుచూచిన డబ్బు సరిగా సమయానికి చేతికి అందకపోవటమూ, దానివల్ల మీరు తలపెట్టిన కొన్ని కార్యక్రమాలు వాయిదావేయబడటమూ జరుగగల వీలున్నది. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు నిరాటంకంగా పురోగతిని సాధించగల్గుతాయని చెప్పే పనేమీ లేదు. కోర్టుకు సంబంధించిన విషయాలూ సౌక్యులేవనూ యీవారంలో లాభదాయకం కాజాలవు ఎన్నివిధాల చూచినప్పటికీ ఈ వారపు పూర్వార్ధభాగమే ద్వితీయార్ధ భాగంకంటె చాలా అనుకూలంగా ఉంటుందని చెప్పవచ్చు. అందువల్ల మీరీవారంలో నిర్ణయించుకున్న పనులన్నింటిని చెప్ప ప్రథమార్ధ భాగంలోనే ముగించ ప్రయత్నించటం మంచిది మీ శరీరారోగ్యం విషయంలో కూడా మీరు తగుజాగ్రత్త వహించవలసియే ఉంటుంది.

### మకరం

(ఉత్తరాషాఢ 2,3,4. శ్రవణం ధనిష్ఠ 1,2)

ప్రస్తుతకాలం మీకు అనేక విధాల అనుకూల వాతావరణాన్ని కల్పించేదిగా గానే ఉంటుందని చెప్పటంలో మీరు తలపెట్టిన ఏ కార్యక్రమమూ విఫలం కాజాలదు. కాని ప్రథమార్ధభాగంలో నిశ్చయించబడిన కొన్ని కార్యకలాపాలు కాస్తాలిక్కంగా వాయిదా వేయబడటం జరుగవచ్చు మీరు మీ ఆరోగ్యం విషయంలో తగుజాగ్రత్త వహించవలసిన అవసరమే ఉంది. ఈ వారపు ప్రథమార్ధభాగంలో మీ ఆర్థిక పరిస్థితి మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమేయివ్వగల్గుతుంది. ద్వితీయార్ధ భాగంలో మాత్రం మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందటమూ. దానిలోని కొంతభాగమైనా మీరు మీ భవిష్యదవసరాల కోసమై నిలువచేసుకొనటమూ జరుగగలదు, మీ వృత్తి వ్యాపార, ఉద్యోగాలు అభివృద్ధినే సూచించగలదు. కోర్టుకు సంబంధించిన విషయాలలో తగు జాగ్రత్త అవసరమే అవుతుంది. సౌక్యులేవన్ ద్వితీయార్థం భాగంలో విజయవంతంకాగలదు. మీకుటుంబవాతావరణం సర్వసాధారణంగా మీ మనస్సుకు ఆనందోత్సాహాలను అందీయగలదిగానే ఉంటుంది. మీ బంధుమిత్రులు మీరుతలపెట్టిన కార్యక్రమాలాపాలన్నింటిలోనూ మీకు తోడ్పడగలరు.

# విఫలమైన ఆత్మహత్య!

స్ప్రింగు డోరు తెరుచుకుని లోనికి నాకు యువకుడు ప్రవేశించాడు అతనికి సుమారు పాతికేళ్ళుంటాయి. మడతలు నలిగిన తెల్లని ప్యాంటు మాసిపోయిన గీరలతోకాళ్ళు ధరించి వున్నాడు. జుట్టు బాగా పెరిగిపోయి ముఖంమీద పడుతోంది. గడ్డం బాగా మాసిపోయింది కళ్ళు లోనికి పీకుక్కుపోయి జీవ లేనివానివలెకన్పించాయి అతన్ని స్థితిలో చూసినవారు అతనొక పిచ్చివాడని అనుకుంటారు.

"డాక్టర్ చిత్తరంజన్ మీరేనా?" ఎక్కడో మాటిలోనుంచి వచ్చినట్లు దాయువకుని కంఠం.

"అవును ఇలారండి కూర్చోండి". డాక్టర్ చిత్తరంజన్ ఆ యువకునికి తన యెదురుగా వున్న కుర్చీ చూపించాడు. డాక్టర్ చిత్తరంజన్ విజయవాడలో ప్రాక్టీసు పెట్టి కొద్ది కాలంలోనే మంచిపేరు గడించిన డాక్టర్లలో ఒకడు. వయస్సు సుమారు నలభై యేళ్ళుటాయి. శరీరం నిమ్నవండు ఛాయలో వెచ్చగా మెరిసిపోతోంది ఎప్పుడూ చిరునవ్వు నవ్వుతుండే అతని ముఖం చూస్తే రోగులకి సగం జబ్బు తగ్గిపోతుంది. కాని స్వభావంకలవాడు చిత్తరంజన్.

ఆ యువకుడు కూర్చుని గదినంతా పరిశీలించసాగాడు. ఆ గదిలో చుట్టూ బీరువాలు అద్దాలోచి అనేక రకాల మందు సీసాలు కన్పిస్తున్నాయి లోపలి వేరే "పరీక్ష గది" రెండు గదులకు మధ్య డోరు కర్టెన అవన్నీ పరిశీలించి వొక్కసారి డాక్టర్ ముఖంలోకిచూసి తల దించేసుకున్నాడాయువకుడు

అతని ప్రవర్తన విధంగా తోచింది చిత్తరంజన్. ఇద్దరిమధ్యా మౌనం అవరించింది. ఉన్నట్లుండి ఆయువకుడు తనలో తానే గొణుక్కోవడం మొదలెట్టాడు.

"మిస్టర్! మీ కేంకావాలి?" అన్నాడు చిత్తరంజన్ సన్నిస్వరంతో కాని చిత్తరంజన్ కళ్ళల్లోకి సూటిగా చూసాడాయువకుడు. అతని పెదవులు వణుకుతున్నాయి కళ్ళు ఎఱ్ఱబడి చింత పుల్లాలవున్నాయి. పొగుగాలిగి అతని జుట్టు యెగురుతున్నప్పటికీ ముఖమంతా చెమట బిందువులతో నిండిపోయింది.

ఉన్నట్లుండి "డాక్టర్" అని పెద్దగా అరిచి తల కొట్టుకుంటూయేడుపసాగేడు ఆయువకుడు. చిత్తరంజన్ గాభరా యెక్కువైంది. ఆ పరిస్థితుల్లో ఏం చెయ్యాలో తోచక మౌనగావుండిపోయాడు చిత్తరంజన్. ఆయువకుడు యేడుపు కట్టలు తెంచుకుని వస్తున్నట్లుదిగాని ఆ గేటట్లులేదు చివరికి చిత్తరంజన్ ధైర్యంతెచ్చి కుర్చీలోనుంచి లేచి అతనిదగ్గరకొచ్చి యెదురుగా వున్న టేబుల్ మీదకూర్చుని, ఆయువకుని భుజంమీద చెయ్యివేస్తూ "ఏయ్! మిస్టర్! మీరు చూడలోతే చదువుకున్న వారిలాగున్నారు. ఎందుకిలా "అబల"వలె అనవసరంగా ఏడుస్తున్నారో వాళ్ళర్థంకావటంలేదు మీవాళ్ళెవరికైనా వొంట్లో బాగాలేదా? చెప్పండి వాచేతనయినంత సహాయం చేస్తాను. అంతెగాని మీరిలా యేడుస్తూ కూర్చోడం వాకేమీ నచ్చలేదు" అన్నాడు

ఆయువకునిలో కొంచెం చలనంకలిగింది ఏడుపు బావుకోవడానికి ప్రయత్నించసాగేడు ముక్కు ఘటాలదిరి పడుతున్నాయి గొంతుదుఃఖ తోపూడుకుపోయి జీరలోయింది. "అందేంలేదు డాక్టర్ నా కింక యీలోకంలో యెవ్వరూలేరు డాక్టర్. నాకు చనే!" అయువకుడు మళ్ళీ యేడువసాగేడు. అతని ప్రవర్తన చిత్తరంజన్కి విసుగు కలిగించింది. లేచినుంచుని." మీరిలా యేడ్చే ప్రయోజనంలేదు. మీ రొచ్చిన పనేమిటో చెప్పండి" అన్నాడు. కటువుగావుంది చిత్తరంజన్ కంఠ.

ఆయువకుడుఘటుక్కునలేచి డాక్టర్ రెండు చేతులు పట్టుకుని "నాకే డాక్టర్ నాకే మందుకావాలి ఇస్తారా డాక్టర్ చెప్పండి డాక్టర్" అన్నాడు అతని కళ్ళల్లో ఆత్రుతస్పష్టంగా కనబడుతోంది.

చిత్తరంజన్ నెమ్మదిగా చెయ్యివిడిపించుకుటూ "అలాగే యిస్తాను.

. . . . . .

## యద్దనపూడి మురహరిరావు

ముందు మీ అబ్బేమిటోచెప్పండి" తిరిగి తన స్థానంలో వచ్చికూర్చున్నాడు చిత్తరంజన్.

ఆయువకునికి పెద్దేమనుగుల బలం వచ్చినట్లైంది అతను విడికళ్లు విరించి, ముందుకువంగి ఆవేశంతో "నాకంత విషమిప్పించండి డాక్టర్ నాకు పొటాసియం సైనైడు..... యిప్పించండి డాక్టర్ అంతే నేను మిమ్మల్ని కోరేది" అతను ఆవేశంతో పూనిపోసాగేడు. చిత్తరంజన్ గుండె రుద్దుకుంటుంది. అతని బుద్ధిపనిచేయడం మానేసింది అతని పదేళ్ళ పర్యటనలోను యిలాంటి సంఘటన యెప్పుడూ జరగలేదు. ముక్కు మొగం యెరుగని డాక్టర్ దగ్గర కొచ్చి తనకు సైనైడు యివ్వమనే అయువకుని ప్రవర్తన చిత్తరంజన్కు ఆశ్చర్యం, భయంకూడా కలిగించింది

"చెప్పండి డాక్టర్. నాకిమాత్రం ఉపకారంచేయలేరా? నాకంత విషమిప్పించండి డాక్టర్." అని ఆవేశంతో లేచి నుచున్నాడాయువకుడు అతని పట్టు జెమటతో పూర్తిగాతడిసిపోయింది ఎన్నళ్ళనుంచి భోజనం లేయ్యలేదో మనిషి కలువువా పడికి పోతున్నాడు. అతనిమాటలుచిత్తరంజన్కి కోపం తెప్పించాయి "మిస్టర్! ఇప్పుడు నీవడిగిన దేమిటో తెలిసే అడిగావా? ఈ సంగతి నేను పోలీసులకు రిపోర్టిస్తే నీగతేమవుతుందో తెలుసా? ఆత్మహత్యచేసుకు నేవేది విరికివాళ్లు జీవితంలో అనేక కష్టాలొస్తూంటాయి. ధైర్యంతో నిలబడి బాటవెదుర్కొనాలిగాని యిలా సిగ్గుమాలిన ఆత్మహత్య చేసుకునేవారినిలోకం హర్షించదు ఏదో ఆవేశంలో యీ నిర్ణయానికి వచ్చి వుంటావు. అయినా మించిపోయిందేమీలేదు మళ్ళీ ప్రయత్నించి నీ విజయం కల్గిన విషయంలో తిరిగి విజయంసాధించు." సౌమ్యమైనతన శాంతంగాను గంభీరంగాను అన్నాడు చిత్తరంజన్.

"లేదు డాక్టర్! మీ రలా అనకండి సామాన్యమైన పరిస్థితులలో నేనీ పనికి పూనుకోలేదు. అయ్యో! మీ కేలాగ నచ్చజెప్పటం? డాక్టర్! పరీక్షతప్పి నేనీ ఆత్మహత్యకు పూనుకోలేదు అసలు బాధాకోర్వజాలక నేనీ అకృత్యం చేయడం లేదు. నా కథ వింటే మీరిలా అనరు డాక్టర్! నేనెంత దురదృష్టుడనో మీకు తెలియదు నిజం డాక్టర్. ఈ పాపాత్ముణ్ని యిక బ్రతకనీయకండి డాక్టర్ "అటూ చిత్తరంజన్ రెండు కాళ్ళూ పట్టుకుని భోరున యేడువసాగేడాయువకుడు.

చిత్తరంజన్ కేమీ తోచంపోలేదు. అతని ప్రవర్తన చిత్తరంజన్కి భయాందోళనలు కల్గిచసాగింది సైనేడు యిచ్చి యికన్ను చంపడమా? భగవాన్ ఎలాటి మనస్య తెచ్చి పెట్టావూ?... చిత్తరంజన్ కొంత ఆలోచన తట్టింది. "జీవితంలో యెంత నరాళాల్కలిపోతే యితడీ అకృత్యానికి పూనుకుంటాడు! ఆడులోను యింత చిన్న వయస్సులో ఏదో బలమైన కారణమేవు డివు డాలి అదేమిటో తెలుసుకోవాలనే కుతూహలం కలిగింది చిత్తరంజన్కి "వెలిగా వంగి అతని నివుతట్టుతూ " ఏయ్ మిస్టర్. ఏమిటది ఆడపిల్లలాగా!" అన్నాడు మందలిపుగా.

అతను లేవలేదు

"నీకే చెప్పేది. లేవమంటె! అయినా యింత చిన్న వయస్సులోని ఎందుకీనికి పూనుకోవలసివచ్చిందో నాకర్థం కావడం లేదు. ముందు నీకథ చెప్పు.....

అతర్వాత....."

ఒక్కసారి అమాంతంగాలేచి డాక్టర్ని కౌగిలించుకున్నాడతను

"నాకు తెలుసు డాక్టర్ మీరిలా అంటారని తప్పకుండా చెపాను..... కాని... ..... నాకథ విని మీరు తప్పకుండా సైనేడు యివ్వాలి..... ... యిస్తారా డాక్టర్? ముందుచెప్పండి" అతని కళ్ళు ధారాపాతంగా వర్షిస్తున్నాయి ఆయాసంతో రొప్పుతున్నాడతను.

"ముందు మీకథ చెప్పండి" చిత్తరంజన్ గంభీర్యారం.

"అలాకాదు డాక్టర్ ముందు ప్రమాణం చెయ్యండి చెయ్యిజాపి డాయువకుడు. అతని కళ్ళలోకి సీరియస్‌గాచూసి తనచేతిలో చెయ్యివేసాడు చిత్తరంజన్.

## 2

చంద్రశేఖర్ విజయవాడ 'లయోలా'లో బి ఏ ప్యాసయ్యాడు. చిన్నప్పుడే తలిదండ్రులు పోవడ చేత పినతండ్రి దగ్గరే పెరిగాడు చంద్రశేఖర్ అతనిది పూరు "రామాపురం" అనే పల్లెటూరు ఆ వూళ్లో రెడ్డకులం కాలు యెక్కువ ప్రతి విషయంలోను రెడ్డదే పైచేయి. రాజారెడ్డి అపూరికి కరణం. రాజారెడ్డి పులిలాంటి మనిషి. ఆ ఊర్లో అతనంటె అందరికీ హడలు. ఒకసారి ఊరివతల కొండల్లోనుంచి చిరుతపులొకటి వచ్చి ఊరిమీద పడింది. ఊళ్లో వాళ్లంతా హడలిపోయి, యిళ్లల్లోకి దూరి తలుపులేసుకున్నారు. అప్పుడు రాజారెడ్డి వొక్కడే ఆ పులి కెదురొచ్చి తన బాణాలకర్రతో గట్టిసేపు హోరాహోరీ పోట్లాడి చివరికి దాన్ని చంపేసాడు అప్పటినుంచి అతన్ని "పులి రాజారెడ్డి" అని పిలిచేవాళ్లుఊళ్ళోవాళంతా రాజారెడ్డి తలచుకుంటే చెయ్యలేని పనంటూలేదు మిగతా కులాలవాళ్లకి వెరేసేటకట్టించేసి అక్కడే పొలాలు చేసాడు వాళ్ళందర్నీ రాజారెడ్డికి ఆ ఊళ్లో పెద్ద మేడ, వందెకరాల మాగాణి వున్నాయి మిగతా కులాలవాళ్లు రెడ్డ కంటే తక్కువవాళ్ళలో వుండటం చేతను, రెడ్డ కంటే బీదవాళ్ళవటం చేతను, రెడ్డకి అడిగి మడిగి మసలుతూండే వారు.

ఊరిబయట పెద్దవాగు. ఆ ఊళ్లో అంతటికీ అదే "పెద్దవాగు" ఆ వాగులో సంవత్సరంపొడుగునా నీళ్లు పారుతూనే వుంటాయి. ఆ వాగుమీదొక చెక్క వంతెన ఇక వర్షాకాలంలో నీటి ఉధృతం చూడాలేగానీ చెప్పడానికి వీలులేదు ఆ వాగు బెజవాడ కృష్ణలో కలుస్తుందని అంటారు. ఆ వాగు వంటూ పొలాలు ఒక వైపు వర్షీతోటలు చూడటానికి కెంతో బాగుంటాయి వాగులో పారే నీళ్ళు చేపే "హోరు" మనే ధ్వనివింతగా వుండి. వినడానికెంతో హాయిగా వుంటుంది. చంద్రశేఖర్ బి. ఏ. ప్యాసయిన తర్వాత వుద్యోగ ప్రయత్నాలు చేస్తూ 'రామాపురం'లోనే వుండిపోయాడు. చంద్రశేఖర్ సహజంగా కవి తరచుగా అతను ప్రాణే పద్యాలు కథలు పత్రికల్లో అచ్చవుతూంటాయి రామాపురంలోవుంటే ప్రతిరోజు తన "సైలు" తీసుకుని వాగువొడ్డు కెళ్ళి కూర్చుని, అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని పరిశీస్తూ ముగ్ధుడయి, కవిత్వం వల్లించడం చంద్రశేఖర్ అలవాట్లలో వొకటి

ఒకరోజు సాయంత్రం అలవాటు ప్రకారం ఊరి బయట వాగువద్దకు ప్రయాణమయ్యాడు చంద్రశేఖర్. అతలో "రాజారెడ్డిగారు రమ్మంటున్నా" రంటూ ఒక పాలెరువచ్చాడు. "రాజారెడ్డికి నాతో పనేమిటా?" అనుకుంటూ పాలేరు వెంబడి బయలు దేరాడు చంద్రశేఖర్ చంద్రశేఖర్ వెళ్లే సరికి పరంధామయ్య కూర్చుని చుట్ట కాలుస్తున్నాడు రాజారెడ్డి. రాజారెడ్డి విగ్రహం అరడుగులుంది పచ్చటి దేహచ్ఛాయ ఎత్తుకు తగ్గలావు

బుర్ర మీసాలు చిన్నకళ్లు "ఎందుకో పిలిపించారుట!" అంటూ ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుకున్నాడు చంద్రశేఖర్ చంద్రశేఖర్ ముఖంలోకి వొక సారి చూసి చుట్ట నోటిలో నుంచి తీసి తుపుక్కున వుమ్మేసాడు రాజారెడ్డి

అవును. పనుండే పిలిపించాను అ సూర్యారావొక్కడే సరిపెట్టుకోలేక చస్తున్నాడు ఆ స్కూలు పిల్లల్లో నీ పిల్లాడు బి ఏ కదా. కొన్నాళ్ళపాటు అతనికి సహాయంగావుండాలి. అందుకే పిలిపి చాను. కోవందిస్తాను "అన్నాడు రెడ్డి అతని కంఠంలో గర్వం అధికారం కొట్టవచ్చినట్లు స్పష్టంగా స్ఫురిస్తోంది.

"అలాగే! నాకు వేరే వుద్యోగంవచ్చే వరకూ చేస్తాను." అని లేచి వచ్చేసాడు చంద్రశేఖర్. నిజానికి ఆ ఊరిలో హైస్కూలులేదు. అందువల్ల రాజారెడ్డే వొక ప్రైవేటు సంస్థని స్థాపించి సూర్యారావుని మాస్టరుగా వేసాడు. పిల్లల సాంద్రతనుబట్టే తొమ్మిదోతరగతి పదో తరగతి యీ విధ్గా నిర్వహించి మెట్రిక్ పరీక్షలకి పంపుతూండేవాడు సూర్యారావు ఇప్పుడు పిల్లలసంఖ్య యెక్కువ కావడంతో సూర్యారావు కొక్కడికి సమర్థతలాంటి రాజారెడ్డికి చెప్పుకుంటే ఆయన చంద్రశేఖరాన్ని పేరాడన్నమాట.

మర్నాడు చంద్రశేఖరం స్కూలుకి వెళ్ళాడు. అక్కడి వాతావరణమంతా క్రొత్తగా తోచిందతనికి "నేను పిల్లలికి పాఠం చెప్పగలనా? గోల చేయకుండా వింటారా? అనే అనుమానం కలిగింది చంద్రశేఖర్కి ధైర్యంచేసి మెల్లిగా స్కూలోకి ప్రవేశించాడు. ఆ స్కూలు ఒక పాడుగూటి రేకులషెడ్డు. లోపల రెండు క్లాసులుగా విభజింపబడివున్నది. ఒక గదిలో క్లాసులు, రెండవది ఆఫీసు రూము చంద్రశేఖర్ పేరుగా ఆఫీసులో కెళ్ళాడు ఎవ్వరూ లేరు అక్కడే వొకుర్చీలో కూర్చున్నాడు కొద్ది సేపటికి సూర్యారావొచ్చాడు. చంద్రశేఖర్ నమస్కరించి తనొచ్చినపని చెప్పాడు చంద్రానికి సూర్యారావది వరకే తెలుసు బాగున్నారూ వొకేటంలా వాళ్ళుకూడా! తమిచడి డాక్టర్! చంద్రం కలిమేమిటో నేను చెప్పలేను. దయచేసి ఆ విషయం మాత్రం వప్పుడక్కండి..... మొదటి రోజే తండ్రం పిల్లల్ని బాగా ఆకర్షించివిగాడు. చంద్రం పాఠంచెప్పితీరు పిల్లలికి బాగా నచ్చింది కొద్దిరోజులోనే చంద్రంపేరు ఊరిలో ప్రాకిపోయింది

ఒకరోజు చంద్రం పిలలికి పాఠం చెబుతున్నాడు అంతలో సూర్యారావు ఒక యువతిని వెంటబెట్టుకుని వచ్చాడు. ఆ అమ్మాయికి సుమారు యిరవయ్యేళ్ళుటాయి "ఏమిట"న్నట్లు సూర్యారావు ముఖంలోకి చూపాడు చంద్రం ఆశ్చర్యం పోవడ తప్ప మరేమీ చెయ్యలేకపోయాడు ఈ వయ్యస్సులో తొమ్మిదో తరగతా? మిగతా పిల్లల్తో కాటు యీమె కెలా పాఠం చెప్పడం? కనీసం ఆమె వైపుచూసే ధైర్యంకూడా లేకపోయింది చంద్రానికి అంతలో "లెక్కసేసాం మాస్టారూ" అంటూ లేదాడొక కుర్రాడు చంద్రం తేరుకుని "ఆఁ ఆఁ.....అన్నట్లు యీ-బాకతి లెక్క చేశాళా?" అన్నాడు చేతి రుమాలతో ముఖానపట్టిన చెమట తుడుచుకుటూ.

"ఏం లెక్క మాస్టారూ! నాకొక్కదా చెప్పండి చేసూచేస్తాను" అటూ లేచి నుంచుంది రాజ్యలక్ష్మి. చంద్రం చటుక్కున తలత్రిప్పి ఆమె వైపు చూసాడు

చక్కని తీరుముఖం పల్లపి కాటుకతో వింతగా మెరుస్తూన్న విశాలమైన కళ్లు మడుట దోగిండ వైపులో ఎర్రని తిలకం కొనచేలిన సన్నని ముక్కు. ఎర్రనిచిన్నపోరు పిచ్చటి దేహచ్ఛాయ రాజ్యలక్ష్మి ధరించిన బంగారు వన్నె పట్టు చీర నిండు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవున్న అంధులకు

## ప్రకటన

అంధవ్యక్తుల నుంచి దిగువ తెలిపిన జాతికి దరఖాస్తులు తీసుకోబడును.

1. బొంబాయిలోవున్న అంధులశిక్షణ కేంద్రం, వర్కుషాపులో శిక్షణ పొందుటకు అరుసీట్లు.

యోగ్యతలు : 18 సంవత్సరాలకు పైబడి వయస్సువున్న అంధులు ఎవరయినా దరఖాస్తుచేయవచ్చును.

2. గుజరాత్ రాష్ట్రంలోని ఫాల్సా లోవున్న అంధులకు టూటా వ్యవసాయక గ్రామీణ శిక్షణ కేంద్రంలో అరుసీట్లు.

యోగ్యతలు : వ్యవసాయక విషయాలు తెలిసివుండి గ్రామీణ ప్రాంతానికి చెందిన వయోజన అంధులు.

3. బొంబాయి జోగేశ్వరిలోవున్న అంధులకు బి.ఎమ్. కెనర్జీ పారిశ్రామిక కేంద్రంలో అరుసీట్లు.

శిక్షణ ఉచితంగా ఇవ్వబడును. హైదరాబాద్‌నుంచి బొంబాయికి రానుపోను ఖర్చులు అంధుల జాతీయ సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ భరిస్తుంది.

అన్నివివరాలతో దరఖాస్తులు దిగువ కమిటీకు చేసినవారికి 10-4-1966 తేదీవరకూ ఆలోగాగానీ ఆలోగాగానీ అందాలి.

జనరల్ సెక్రటరీ
ది నేషనల్ ఎసోసియేషన్
ఫర్ ది బ్లైండ్,
ఆంధ్రప్రదేశ్ బ్రాంచ్
ఇండియన్ కాన్సెర్వేన్స్ ఆఫ్
పోషల్ వర్క్ బిల్డింగ్స్
రెడ్‌హిల్స్, హైదరాబాద్


## కురుక్షేత్ర యూనివర్సిటీ వైస్‌చాన్సెలర్ సస్పెన్షన్

చండీగఢ్, ఏప్రిల్ 2 (యు. ఎన్. ఐ)

కురుక్షేత్ర యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ డాక్టర్ బల్‌చందమ చాన్సెలర్ శ్రీ ఉజ్జల్ సింగ్ నిన్న సస్పెండ్ చేశారు.

విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు దీప్‌చంద్ వర్మను తాత్కాలిక వైస్ చాన్సెలర్‌గా నియమించారు కూడా.

## జీపు గోతిలోపడి నలుగురు సైనికులమృతి: ఇద్దరికి తీవ్రగాయాలు

అమృతసర్ ఏప్రిల్ 1

పఠాన్‌కోటకు ఉత్తరాన 32 మైళ్ళ దూరాన ఉన్న కొట్లగ్రామం సమీపంలోని ఒక గొయ్యిలోకి జీపు దొర్లి పతి నలుగురు సైనిక ఉద్యోగులు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగాగాయపడవారిని చికిత్స నిమిత్తం సైనిక ఆస్పత్రిలో చేర్చారు. వారు అక్కడ కోలుకొంటున్నారని తెలుస్తున్నది.

మృతిచెందినవారి శౌకిక కార్యాలను సైనిక లాంఛనాలతో ఖననం చేశారు.


వివాహములకు-కొత్త స్టాక్

NB

బనారస్
బెంగళూరు
కంచి
గద్వాల్

చీరలు
బ్లౌజ్ బట్టలు

సూటింగ్, షర్టింగ్, మరియు మిల్లు బట్టలు

నీలకంఠం బాలకిష్టయ్య

చేనేత బట్టల దుకాణం

కోఠి, సుల్తాన్ బజార్, హైదరాబాద్, ఆ.ప్ర.

నేడే చూడండి! నేడే చూడండి!!

జకార్తా అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో బహుమతి పొందిన చిత్రం

రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, ఎల్. విజయలక్ష్మి రేలంగి, శ్రీమతి లక్ష్మీరాజ్యం

బసంత్ - హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00 9-30

నవయుగ

8 వ సంయుక్త వారం!

అన్నపూర్ణావారి

ఆత్మగౌరవం

దర్శకత్వం డి. యోగానంద్ నిర్మాత కె. విశ్వనాథ్

దీపక్ హైదరాబాద్ అజంతా సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-00, 5-45, 9-30

శ్రీనివాస్-వరంగల్


# విఫలమైన ఆత్మహత్య

(4వ పేజీ తరువాయి)

వస్తానులేండి వరేవా మాస్టారూ!" రాజ్యలక్ష్మి కైలుయిచ్చేస్తూ అంది ఆమె మాటల్లోను ముఖంలోను అమాయకత గోచరమవుతోంది రాజుతో చంద్రం ముగ్ధుడయిపోయాడు.

చంద్రం చిరునవ్వునవ్వుతూ మౌనంగా వుండిపోయాడు.

"అవును మాసారూ! మీలాగ కథలు వ్రాసే వారంటే నాకెంతో యిష్టం. మీరు రోజూ యిక్కడికొచ్చి కథలు వ్రాస్తూంటే నేను రోజూ యిక్కడికొచ్చి మిమ్మల్ని చూస్తూ కూర్చుంటాను అని చటుక్కున్న పోట్లో వేలు పెట్టుకుని కొరుక్కుంటూ రాజ్యలక్ష్మి

"రాజ్యలక్ష్మి" అన్నాడు అవేళగా చంద్రం రాజ్యలక్ష్మి కళ్ళల్లోకి చూస్తూ "నేం మాస్టారూ!" అంటూ యిలా చంద్రానికి దగ్గరగా వచ్చింది రాజ్యలక్ష్మి

ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి.

## 4

ప్రతిరోజు చంద్రం యేటిగట్టు కెళ్ళడం, లక్ష్మిని కలుసుకోవటం మామూలయిపోయింది. వారి ప్రేమ క్రమంగా చివుర్లు తొడిగి పూలుపూయ సాగింది. లోకంలో అనేక మంది "ప్రేమికు"లుంటారు, కొందరి ప్రేమ పున్నమి ముందు చంద్రునివలె దిన దిన ప్రవర్ధమానమై ప్రకాశిస్తుంది. కొందరి ప్రేమ అనేకమైన అవాంతరాలకు గురియై "అమావాస్య" కి ముందు చంద్రునివలె క్షీణించి నశించిపోతుంది.

ఒకరోజు పాయంత్రం మీకారుకి వెళ్ళబోతున్న చంద్రానికి మూర్యారావు దురుసుడి "పనులది రమ్మని" మ్యూలుకి తిని కళ్ళాడు. ఇద్దరూ ఆఫీసు రూములో కూర్చున్నారు, మూర్యారావు కూజాలోని నీళ్లు కాసిని గ్లాసులో పోసుకుని, ఆగి చంద్రం ముఖంలోకి వొకసారి చూసి కెస్సుపాగేడు "చంద్ర! నిన్నప్పుడిక్కడికి తీసుకొచ్చింది మ్యాటలు వసిమీద కాదు నీతో కొన్ని వ్యక్తిగత విషయాలు మాట్లాడాని." అని కొంచెం ఆగేడు.

"మాట్లాడండి" అన్నాడు చంద్రం మామూలుగా.

"నేను మొదట్నించీ చూస్తున్నాను. నీవు రాజ్యలక్ష్మి కలసితిరగటం మీరిద్దరూ ప్రతిరోజూ యేటిగట్టున కలవటం మొదట్లో నవన్నీ కాకు తెలుసు. కానీ, అదంతమంచిపనికాదంటాను." అని చంద్రం వైపు తిరిగి రెండుచేతులూ పట్టుకుని (బ్రతిమాలుతున్న ధోరణిలో) చంద్రం! ఆ అమ్మాయి జోలికి నీవు పోవద్దు. అది ఎన్నో అవస్థాలకు దారి తీస్తుంది. రాజ్యలక్ష్మి ఎవరనుకున్నావ్? రాజారెడ్డి ముద్దులకూతురు. రాజారెడ్డి ధనికుడు. అలాంటి వాళ్ళతో పొత్తు ఎప్పటికైనా మంచిదికాదని నా అభిప్రాయం నమంటావ్?" అని చంద్రం ముఖంలోకి సూటిగాచూసాడు మూర్యారావ్.

చంద్రం ముఖంలో విసుగు, కోపం ప్రత్యక్షమయాయి

"రాజ్యలక్ష్మి ఎవరో నాకుతెలుసు. మేమిద్దరమూ ప్రేమించుకున్నాం వాళ్ళ అస్తిపాస్తులతో నాకేమీ పనిలేదు. మా పెళ్ళి జరుగితీరుతుంది" అని ఖటుక్కున లేచిమంచమన్నాడు చంద్రం.

మూర్యారావు ఆవేశంగాలేచి "చంద్రం తొందరపడకు. మనం పెద్ద క్రింద బ్రతుకుతున్న వాళ్ళం. వాళ్ళ పెదిరించి మనం సాధించేదేమీలేదు. అందులో మన కులం అంటే రాజారెడ్డి కనలేపడదు. జాగ్రత్త! ఆ కులమేమిటోనన్నడగొద్దు ...అలాంటిది మీరిద్దరూ రాజారెడ్డి పెదిరించి యెవూరో పారిపోయి పెళ్ళి చేసుకుంటే యిక మన వాళ్ళనియీరోజు బ్రతకనిస్తారా? రాజారెడ్డి మన పేట నంతటినీ ధ్వంసం చేయడూ? మన వాళ్ళంతా నిరాశ్రయులవుతారు. పోనుపోను తూంటే అక్కడ మీరిద్దరూ పెళ్ళిచేసుకుని సుఖపడేదేమిటి? మీ మూలకంగా యీ ఉళ్ళో కతలూ, వాళ్ళపాలు తప్ప మిగిలేదేమీలేదు. ఇప్పుడు చెప్పుతున్నాను నీకు రాజారెడ్డి కూతురే ఎక్కువా? అలా అయితే నీకిందుకాళం తప్పదు బాగా ఆలోచించుకో! ఇంతకంటే నీకేమీ చెప్పదలచుకోలేదు" అని పెద్ద పెద్ద అంగలేసుకుంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయాడు మూర్యారావు.

చంద్రానికి భూమికదలిపోతున్నట్టు తోచింది. ఒళ్ళంతా చెమటుపట్టి మరీ అలా అదిపోయింది. పిల్చిపాలిలా తలకొట్టు కొని కొంతసేపు అలా ఆలోచించాడు. సంధ్యాకాళం. కులజాళనం రాజారావు మాటలు అతని చెవుల్లో మార్మోగుతున్నాయి. అవును జాగ్రత్తగా వుండాలి" చంద్రం తనలో తాను గొణుక్కుంటూ అక్కడనుంచి లేచి తూలినట్టుగా చరచరా వెళ్ళిపోయాడు అక్కడ రాజ్యలక్ష్మి ప్రత్యక్షమైంది చంద్రం మరకు కనబడకపోయింది.

"ఏం చంద్రం! అరొకటిత అలస్యమైంది? అరే! నిమిలాగున్నావ్?" రాజ్యలక్ష్మి చంద్రం ప్రక్కన కూర్చుంటూ అన్నది

"ఏంలేదు లక్ష్మి. నీకేమీ" అని పర్దుతుని. రాజ్యలక్ష్మి ముఖంలోకి "చూస్తూ" లక్ష్మి! నేనొకమాట చెబుతాను వింటావా? అన్నాడు చంద్రం. ఆతని కంఠంలో నిరాశత గోచరిస్తోంది. అతనిమాటల్లో తేడాలేదు.

"చెప్పు" రాజ్యలక్ష్మి కనుబొమ్మ లెగరేస్తూ అన్నది.

"మనం లేదు. నీకిలా రోజూ నా కుబ్బాయి. చేతికిలేక బాధ్యతుకుంటూ కోసం రావడం బాగాలేదు. అందులో పెళ్ళి కావలసిన ఆడపిల్లని పరాయి మగవాడిదగ్గర ..." యేదో దివ్వలో తున్న చంద్రం నోటినిండ చేత్తో మూసింది రాజ్యలక్ష్మి.

"అఁఅఁ... అదే చెబుతుంటానని పర్దాగిరోజు నేనొక మాటడుగుతాను చెప్పు" అని పాలుపారుగా అరుస్తూ చంద్రానికి యింకా దగ్గరగా జరిగింది రాజ్యలక్ష్మి

"ఏమిటది?" చంద్రం ముఖంలో భయంగోచరించింది. గుండెవేగంగా కొట్టుకోసాగింది

"అదే మన పెళ్ళి విషయం" మామూలు ధోరణిలో అన్నది రాజ్యలక్ష్మి

"లక్ష్మి! మనిద్దరికీ పెళ్ళా! అలోచించే మాట్లాడుతున్నావా?" భయంభయంగా తొట్రుపాటు పదిలాడు చంద్రం.

"అవును చంద్రం! ఇన్నాళ్ళనుంచీ మన పరిచయాన్ని సరిగా అర్థం చేసుకోలేదన్నమాటనీవు. నిన్ను ప్రేమిస్తున్నాను చంద్రం. నేను నిదాన్ని మనిద్దరం పెళ్ళిచేసుకుని హాయిగా వుందాం." ఏమంటావ్ చంద్రం?" చంద్రం రెండు భుజాలూ పట్టుకుని తనవైపు తిప్పుకుని అతని కళ్ళల్లోకి మత్తుగా చూడసాగింది రాజ్యలక్ష్మి. చంద్రం మనసు అల్లకల్లోలమైంది మూర్యారావుమాటలు అతని చెవుల్లో పదే పదే మ్రోగుతూ హెచ్చరిస్తున్నట్లున్నాయి.

రాజ్యలక్ష్మి చేతుల్ని భుజాలమీద నుంచి తీసివేస్తూ "పిల్లేదు లక్ష్మి! పిల్లేదు మనపెళ్ళి జరగదు. దానికి అనేక అవాంతరాలు, అనర్థాలు ప్రాప్తిస్తాయి. నన్ను విడిచిపెట్టులక్ష్మి! నన్నికో మర్చిపో" చంద్రం తన రెండు చేతులతో ముఖం కప్పేసుకున్నాడు.

రాజ్యలక్ష్మి ముఖం కోపంతో ఎర్రబడింది, "చంద్రం, ఇదేనా నీవనవలసినది? మన పెళ్ళికి మాటాన్న వొప్పుకోడనేగా నీభయం. నేను చెప్పి చూస్తాను. ఒప్పుకుతీరాల్సిందేనంటే! లేదా మనిద్దరం యేటైనా పారిపోయి అక్కడ పెళ్ళి" తేసుకుందాం. మనద్దరం అక్కడ హాయిగా వుండొచ్చు తర్వాతే మాటాన్న తనతప్పు తెలుసుకుని మనల్ని పెళ్ళిక్కుంటూ వస్తాడు" రాజ్యలక్ష్మి మాటలుగాలిలో తేలిపోతున్నట్లున్నాయి. ఆమె వొళ్ళొక్కమాట చంద్రానికి విపరీతమైన బాధకలిగించసాగాయి.

"అయ్యోలక్ష్మి! నీకెలా చెప్పటం? నీ వనుకున్నంత తేలిగ్గా జరిగేపని కాదు లక్ష్మి! మన పెళ్ళివల్ల అనేకమైన "అనర్థా"లొస్తాయి. "చంద్రం బరువుగా ఒళ్ళొక్కమాట అన్నాడు.

రాజ్యలక్ష్మికోపంపెల్లెగిరిపోయింది. "అనర్థాలు! అనర్థాలు! ఏమిటా అనర్థాలు? మనిద్దరం పెళ్ళిచేసుకుంటే ఊళ్ళో వాళ్ళకేం రోగం?" రాజ్యలక్ష్మి కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయి.

రాజ్యలక్ష్మి మాటలకు చంద్రం మనస్సు విలవిల్లాడిపోయింది.

"నీకు తెలియదు లక్ష్మి! మనపెళ్ళి వల్ల ఊళ్ళో వాళ్ళకి కతలు. కొట్టాటలు మొదలైనవి సంభవిస్తాయి." పొధ్యమైనంత మెల్లిగా చెప్పాడుచంద్రం.

రాజ్యలక్ష్మి పెద్దగా నవ్వుతూ "ఎంత పిరికివాడివి చంద్రం. మన పెళ్ళికీ, ఊళ్ళో కతలకీ సంబంధమేమిటి? ఏమయినావారే! మనిద్దరం విడిపోవడానికి వీల్లేదు. నేను నీదాన్ని చంద్రం. అంటాక నీవు "వీల్లేదన్న"ప్పుడుచేసేంత విలవిల్లాడిపోయానో తెలుసా?" అంటూ చంద్రం హృదయంమీద వాలిపోయింది. రాజ్యలక్ష్మి.

"లక్ష్మి" అంటూ ఆవేశంగా రాజ్యలక్ష్మిని తన అక్కున చేర్చుకున్నాడు చంద్రం అలా ఎంతసేపున్నారో తెలియదు.

"రాజ్యం..." అనే పెద్దకేకతో కెనుదిరిగి చూసారిద్దరూ.

"రాజారెడ్డి!"

రాజ్యలక్ష్మి చంద్రానికి దూరంగా వచ్చినుంచుంది. చంద్రం తలవంచుకున్నాడు. రాజారెడ్డి ముఖం కోపంతో పూనగలు గక్కుతోంది.

"రాజ్యం! నీచులాలా! పదయిఁటికి!" గావుకేక పెట్టాడు రాజారెడ్డి.

"అదికాదు నాన్నా..." రాజ్యలక్ష్మి ఏదో చెప్పబోయింది.

ఇప్పుడుమీకేమీ చెప్పవక్కరలేదు. ముందు యింటికి నడు.

రాజారెడ్డి హుంకరించాడు. రాజ్యలక్ష్మి చెమ్మగిలా అడుగులో అడుగేసుకుంటూ యింటివైపు వెళ్ళిపోయింది,

రాజారెడ్డి చంద్రం ముఖములోకి "అనర్థాలగానూ"తీరిక్షణుకూ పిలిచి ఉద్యోగమిచ్చినందుకు నాకీంపెలియ్యా అని చూస్తావా? దుర్మార్గుడా! ఛీ! నిన్నేం చేసినా పాపంలేదు. కూతురుని వల్లోనేసుకుని నాకే ద్రోహం తలపెడతావా? నీ వెంత! నీ ప్రతుకెంత! నలుచుకుంటు నీముఖంలో నీ పేరుకూడా జ్ఞాపకం లేదన్నలను. జాగ్రత్త యిక నుంచి మా అమ్మాయి జోలికివచ్చావో సర్వనాశనం తప్పదు..... నేను కాబట్టి సరిపోయింది. అంకేవరయినా అయి ఉ.....యింకేమవాళ్ళుకా! లేపి పాటికి మీ వంశం కూకటివ్రేళ్ళతో పీకివేసేవాళ్ళు ఈ విషయం ఎక్కడైనా పొక్కిందా నీ ప్రాణాలు దక్కవు జాగ్రత్త" గుర్రుమంటూ తిట్టుకుంటూ అక్కడి నుంచి తుపుక్కున ఉమ్మేసి చరచరా వెళ్ళిపోయాడు రాజారెడ్డి. చంద్రం మనస్సు శకలం అవమానంతో వుడికిపోయింది. రాజారెడ్డి మాటలు అతని హృదయంపై కూలాల్లుగ గ్రుచ్చుకున్నాయి. చేతికిలేక బాధ్యతుకుంటూ

## రక్షణనిధికి న్యూయార్క్ భారతవిద్యార్థులు 1001 డాలర్ల సమర్పణ

ఇందిరాగాంధీకి చెక్కు

బహూకరణ

న్యూయార్క్, ఏప్రిల్ 2 (ఏ పి)

ప్రధాని ఇందిరా గాంధీ నిన్న ఇక్కడి ఒక చర్చిలో భారతీయుల సమావేశంలో ప్రసంగిస్తూ విదేశాలలో ఉన్న భారతీయులు తమ దేశాలకు తరలివుర్రాయ భారతులపట్ల వ్యవహరించాలని ఉద్బోధించారు.

ఈసమావేశానికి దాదాపు 12వందల మంది భారతీయులు అమెరికన్లు హాజరైనారు.

భారత ప్రజలు అమెరికా ప్రజలు కలసి తమ ఉమ్మడి లక్ష్యాలసాధనకోసం కృషి చేయాలని తన పర్యటన సందర్భంలోచేసిన ప్రసంగాలిచ్చిటలో చెబుతూ వచ్చానని ఆమె గుర్తుచేసారు.

సమావేశానంతరం, భారతీయ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు అనిల్ మర్చంట్ తన సంఘం వసూలు చేసిన విరాళాల మొత్తం 1001 డాలర్లు రక్షణనిధికై శ్రీమతి ఇందిరాగాంధీకి సమర్పించారు.

## పాట్నా సమీపగ్రామంలో బాంబు ప్రేలుడు: ఒకబాలుని మృతి

పాట్నా, ఏప్రిల్ 2 (యుయిఎన్ఐ)

ఇక్కడికి 60 మైళ్ళదూరంలో ఉన్న సారిన్ గ్రామంలో నయూమ్‌ఖాన్ అను ఒక పెద్ద భూస్వామిఇంట్లో బాటుబాంబు ప్రేలిన పలితంగా ఇంటికప్పుఎగిరిపోయి నది భూస్వామి కుమారుడు పెంటనే మరణించాడు. భూస్వామి కుమారుని వయస్సు ఏడు సంవత్సరాలు.

ఈ బాంబు కలకత్తాలో తయారు చేసిన బాటుబాంబుఅని తెలుస్తున్నారు,

ఈ బాంబుడు తన తల్లికి కానుకగా ఒక ట్రంకుపెట్టెలోఉన్న ఈ బాంబును బంధువు అని భావించి అయటికితెచ్చి. ఈబాంబుతో ఆటఆడుకోవడం మొదలుపెట్టగానే ఈ బాంబు ప్రేలినట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు నయూమ్‌ఖాన్ జాడ తెలియలేదు.

పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరాగాంధీ ఈద్ సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2 (పి. టి. ఐ)

బక్రీద్ సందర్భంగా శ్రీమతి ఇందిరాగాంధీ దేశంలోని ముస్లిందందరినీ అభినందించారు. న్యూయార్క్ నుండి పంపిన ఈద్ సందేశంలో ప్రధాని ఇటువంటి సందర్భాలలోని భారత దేశపు సాంస్కృతిక సంపత్తి వైవిధ్యంచూడే అవకాశం లభిస్తుందని ఆమె అన్నారు. "అందరికీ ఈద్ ముబారక్" అని ఆమె అన్నారు.

## న్యూయార్క్‌లో ఇందిరకు వ్యతిరేకంగా ఒక వ్యక్తి ప్రదర్శనలు

న్యూయార్క్, ఏప్రిల్ 2 (ఏ పి.)

ప్రధాని ఇందిరాగాంధీ నిన్న ఇక్కడి తమ హోటల్ నుండి భారతీయుల సమావేశంలో మాట్లాడటానికి వెడుతుండగా వీధిలో ఒకవ్యక్తి ప్రదర్శనలు జరిపాడు "ఒక అట్టముక్కమీద శాస్త్రి నిశాయితీపరుడు మరియు అభ్యుదయకరమైన ఆర్థిక సామాజిక విధానాలను అవలంభించాలి" అని వ్రాసి పట్టుకొని నిల్చున్నాడు.

## వియత్నాం పోరాటంలో 50 వేలమంది కమ్యూనిస్టుల హతం

జాన్సన్ వెల్లడి

వాషింగ్టన్, ఏప్రిల్ 1 (రాయిటర్)

ఈ సంవత్సరం ప్రారంభం నుండి వియత్నాం పోరాటంలో కమ్యూనిస్టులకు చెందిన సుమారు 50 వేల మంది హతులైనట్టు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నిన్న పత్రికా ప్రతినిధులకు వెల్లడించారు.

## నగరంలో నేడు

నీకాపల్ మండి బాలశక్తి భజన సమాజంవారి ఆధ్వర్యంలో బార్గుల రామకృష్ణారావు అధ్యక్షతన రాత్రి 8-30 గంటలకు "భీష్మవిజయం" హరికథా గానం శ్రీ శ్రీమతి లక్ష్మీనరసింహశర్మ భాగవతార్.

## ఆకాశవాణి

సోమవారం 4-4-1966

### హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్ట్జ్)

ఉ 6-30 వందేమాతరం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: 6-55 మాక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 లలిత సంగీతం 7-30 శ్రీ పాద మట్టులక్ష్మి 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 వంకీర్తనం 8-30 వి. యు. రాజార్కర్ ఖయాల్ 9-00 వాతావరణ మూచన ప్రసార సమాప్తి.

మ: 12-30 శాస్త్రీయ కార్యక్రమం (విజయవాడనుండి కేంద్రం) 1-00 వి.యు. రాజార్కర్: ఖయాల్ 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ వి వరి 2-01 మహాబోధలకు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 నయాయత్ ఖాన్: సితార్ 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-30 స్థానిక ప్రసారములు 6-35 లలిత సంగీతం: 5-50 పద్యపఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు(ఉర్దూ) (హైదరాబాద్: కడపటి మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 వస్తుశాంతం 6-30 వ్యవసాయక విషయాలు (విజయవాడ నుండి కేంద్రం) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రసారములు, విరామ సంగీతం 7-30 విశాల తరంగిణి రూపకం 7-45 హైదరాబాద్ వి వరి 8-00 విశ్వవిద్యాలయాలకు(విజయవాడనుండి కేంద్రం) 8-45 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 జానపదగేయాలు 9-45 రసమయి (మద్రాస్ నుండి కేంద్రం) 10-00. భక్తిరంజని (విజయవాడ నుండి కేంద్రం) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మూచన, రేపటి వాతావ, అనగనమన, ప్రసార సమాప్తి.

### హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోహెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్ట్జ్)

సా: 6-30 నుండి రా: 9-30 వరకు

89.42 మీ (3355 కిలోహెర్ట్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వరకు

7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్ట్జ్)

8-00 హైదరాబాద్ ఎ వరకు 9-00 వాతావరణ మూచన ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్ట్జ్)

(హైదరాబాద్ మాత్రమే)

మ: 12-30 హైదరాబాద్ ఎ వరకు 1-00 శ్రీ పాద మట్టులక్ష్మి 1-30 హైదరాబాద్ ఎ వరకు 2-00. వాతావరణమూచన 2-01 వీణ: నిలయవిద్వాంసులు 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్ట్జ్)

సా: 5-30 హైదరాబాద్ ఎ వరకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరకు 7-45 లలిత సంగీతం 8-00 హైదరాబాద్ ఎ వరకు 8-30 ఫిల్మ్ సంగీతం 8-50 హైదరాబాదు ఎ వరకు 9-30 హైదరాబాద్ ఎ వరకు 10-35 వాతావరణ మూచన, రేపటి వాతావ, అనగనమన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్ట్జ్)

ఉ 6-30 వందేమాతరం. కుశల దయం. ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాదు నుండి కేంద్రం) 6-55 మాక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 లలిత సంగీతం (హైదరాబాద్ నుండి కేంద్రం) 7-30 సంగీత శిక్షణ 7-45 గద్దె వెంకట రమణ కుమారి 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ ఎ వరకు 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 శాస్త్రీయ కార్యక్రమం 1-00 గద్దె వెంకట రమణ కుమారి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రసారములు 5-35 లలితసంగీతం పద్యపఠనం హైదరాబాదు నుండికేంద్రం) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 వస్తుశాంతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి కేంద్రం) 7-25 ముఖ్య ప్రసారములు 7-30 హైదరాబాద్ ఎ వరకు 7-45 లలిత సంగీతం, 8-00 విశ్వవిద్యాలయాలకు 8-40 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-45 రసమయి (మద్రాసునుండి కేంద్రం) 10-00 భక్తిరంజని, వెంకటగిరి విద్యాలయ కీర్తనలు 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ మూచన, రేపటి వాతావ, అనగనమన, ప్రసార సమాప్తి.

యింటివారి పట్టాడు. మళ్ళావే తన ఉద్యోగానికి 'రాజీనామా' చేశాడు చంద్రం. చంద్రం యిప్పుడెక్కడికి వెళ్ళటం లేదు. పూర్తయిలా కథలు రాయటం వాళ్ళయిం లేదు ఏప్పుడూ యింట్లో కూర్చుని [illegible] ఆలోచిస్తూంటే వాడు.

[ఇంకా వుంది]


బ్రహ్మాండమైన సంగీత కచేరీ

విశ్వభారతి పోషియో కల్చరల్ సర్వీసు లీగ్ అధ్యర్యాన శ్రీ అలెక్సెస్ మ్యూజికేషనల్ కౌన్సిల్ సహకారంతో ఏర్పాటు చేశారు

శ్రీమతి ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి

సంగీతకచేరీ 1966 ఏప్రిల్ 8వతేదీ శుక్రవారంనాడు రాత్రి 7గంటలకు రవీంద్రభారతిలో జరుగుతుంది

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు

అధ్యక్షత వహించడానికి దయతో అంగీకరించారు.

టిక్కెట్లు దొరుకుచోటు: 1. కాశీ మహాల్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ హైదరాబాద్, సికింద్రాబాద్. 2. దేవాలయాక్ మల్టాన్ బజార్, హైదరాబాద్ 3. హోటల్ బ్యారక్ లల్లాపూల్, హైదరాబాద్ 4. నిమో సైమోర్ షాప్, స్టేషన్ రోడ్, హైదరాబాద్ 5. శ్రీ ఆనందభవన్, కాస్టిల్ పతి రోడ్, సికింద్రాబాద్. 6. కాంటెహాల్యా హౌస్ మల్టాన్ బజార్, హైదరాబాద్.

ఇతర వివరాలకు దిగువ చిరునామాతో సంప్రదించండి,

6-1-67/20 రాజ్‌భవన్ రోడ్, బజాజ్ ఎలక్ట్రికల్స్ వెనుక హైదరాబాద్-4 (ఫోన్ : 33747)

(C.S.P.)

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒకవేళ మీరు చిన్న తనమ్మత్తి చెడుగాతిరిగినను లేకవయస్సుదాటిన కారణంగా బలహీనతగాను మరియు అనేక విధములుగా పాధారణమైన మందులను తీసుకొనుటవలన రోగము వయముళాక విసుగు చెందిన యెడల ఈ దిన మే ప్రఖ్యాతి గాంచిన

డా॥రాయ్ గవర్నమెంట్ రిజిష్టర్డు పెక్స్ స్పెషలిస్టు బాలా విరములైన గుప్తరోగములను వయములేకుండ వారి నివి లనుకొని పోగొట్టుకొన్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును మరల 24 గంటలలో పొంది తమ జీవితమును సుఖవంతము చేసుకొనుడు.

పరమాణుయొక్క బలహీనతకు ముందువలె నేకాక విద్యుచ్ఛక్తి యంత్రములవలన కూడా జాగుచేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము : ఉ 8 గంటలనుండి 1 గం॥ సా॥ 4 గంటలనుండి 9-30

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్ మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్

PAPAD

విజ్జత్ పాపడ్

నిర్మాతలు

శ్రీ మహిళా గృహ ఉద్యోగ్, బొంబాయి

అన్నిచోట్ల లభించును

వ్యాపార విషయం సంప్రదింపులకు

కింగ్ ఏజన్సీస్

ఫోన్ : 45405

3-4-1069, పూనమ్‌చంద్ బిల్డింగ్

కాచీగూడా స్టేషన్ ఎదుట (వీర్ సావర్కార్ రోడ్)

హైదరాబాద్-27 (ఆం. ప్ర)

(Gujarat)

హెల్త్‌టెక్నికల్ సిల్డ్ కంప్రెసర్ యూనిట్లను తయారు చేసేమానసంస్థకుదిగువతెలిపినసిబ్బందికావలెను

| వర్గము | యోగ్యతలు అనుభవము |
|---|---|
| 1. ఎల్క్ట్రీషియన్లు | ముఖ్యంగా మోటార్లు లలిలు పెనవేసిన ఇంజనీరింగ్ వంటలలోగా మారు 5 సంవత్సరాలయినా అనుభవం వుండాలి. |
| 2. స్పైరల్ బోరింగ్ మెషీన్ ఆపరేటర్లు | -డిటో- |
| 3. కప్పింగ్ ఆపరేటర్లు | -డిటో- |
| 4. మిల్ స్పైల్ / మెయిలు నెక్స్ ఆపరేటర్లు | -డిటో- |
| 5. మెషీన్ మరియు టూల్ సెట్టర్లు | -డిటో- |
| 6. టర్నర్లు | -డిటో- |

దరఖాస్తులను పది రోజులలోగా వయస్సు విద్యా యోగ్యతలు, అనుభవం, ఇదివరకటి జీతం, ఇప్పుడు కావలసిన జీతం వివరాలను ఇస్తూ పోస్టుబాక్సులో దిగువ చిరునామాకు పంపండి.

మెషీ రెఫ్రిజరేషన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

పోస్టుబాక్స్ నెం 195 హైదరాబాద్-27.

(ఇదివరలోదరఖాస్తులుపంపినవారు ఇప్పుడుమళ్ళీపంపవద్దు)

SRIRAM

# ఈవారం గ్రహబలం

## 10-4-1966 నుండి 16-4-1966 వరకు

రచన : ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్-20 ఫోన్: 38115

### మేషం

(అశ్విని. భరణి కృత్తిక 1)

ఈ వారమంతా మీ కుటుంబ వాతావరణం మీకు సుఖ సంతోషాలను యివ్వగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. కాని ఈ వారపు ప్రథమార్ధ భాగంలో మీ కుటుంబ సభ్యుల ఆరోగ్యంలో కొంత లోపం కలగటం వల్ల మీరు అందోళన చెందటం జరుగవచ్చు ఇది స్వల్పకాలికం మాత్రమే. ద్వితీయార్ధ భాగంలో తప్పక మీ మనస్సుకు శాంతి ఏర్పడుతుంది. మీ ఆర్థిక పరిస్థితి ప్రథమార్ధ భాగంలో అంతగా సంతృప్తి నీయలేక పోవచ్చును. కాని ద్వితీయార్ధ భాగంలో ఏదో రీతిగా మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందటం వల్ల మీకు విధమైన యిబ్బందియు లేకుండా చేసుకొన గల్గుతారు మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు అభివృద్ధినే సూచిస్తు ఉండగలదు స్నేహ్యులేషన్ కు ద్వితీయార్ధ భాగం మాత్రమే అనుకూలము కోర్టుకు సంబంధించిన విషయాలలో మీ తండ్రి గారి సహాయం లభించగలదు. ఈ వారంలో మీకుటుంబ వాతావరణం మీకు చాలా సంతృప్తినీయగలదిగా ఉంటుందని చెప్పవచ్చు. మీ కుటుంబ వాతావరణం ప్రథమార్ధ భాగంలో చాలా సౌఖ్యదాయకంగానే ఉంటుంది. మీ గృహానికి బంధుమిత్రులు విచ్చేయటమూ వారితో సరస సల్లాపాలాడుతూ కాలాన్ని హాయిగా గడిపి వేయటమూ జరుగగలవు కాని ద్వితీయార్ధ భాగంలో మీకుటుంబ మందలి వ్యక్తులు మీకు సహకారులుగా ఉండగలరు. వారమధ్యంలో మీయింటికి మీ బంధుమిత్రులు విచ్చేసి మీ మనస్సుకు ఆనందాన్ని కలుగజేయగల్గుతారు.

### వృషభం

(కృత్తిక 2 3 4 రోహిణి మృగశిర 1,2)

మీకు సంబంధించిన అనేక రంగాలలో అభివృద్ధి కోసం మీరు తయారు చేసిన పథకాలు మీతోటి వారికి అంతగా నచ్చక పోవచ్చు మీరీ వారంలో నిర్ణయించుకున్న కొన్ని కార్యక్రమాలు అని కార్య భారాలు వల్ల వచ్చే భారాలకి కాయిదా వేయ బడటమూ జరుగవచ్చు ఈ వారమంతా మీరు ఉన్నస్థాయి గల వ్యక్తులతో కలసిమెలసి తిరుగుతూనే ఉన్నప్పటికీ మీరు సాధించ దలచుకున్న పనులు మొత్తం యథాతథంగానే ఉండి పోగలవు వారాంతంలో మీకనుకూలమైన వాతావరణం ఏర్పడి మిమ్ములకు కొంత ఉత్సాహవంతగాలు చేయగల్గుతుంది. మీ ఆర్థిక పరిస్థితి సర్వ సాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉండగలదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలకు సంబంధించిన కొన్ని సమస్యలు యికను మీ మనస్సును చికాకుపరుస్తూనే ఉండవచ్చు. కోర్టుకు సంబంధించిన విషయాలూ స్నేక్యులేషన్ కు ఈ వారంలో లాభదాయకంగా కాలమవుతుంది. ఈ వారంలో మీకుటుంబ వాతావరణం మీకు చాలా సంతృప్తినీయగలదిగా ఉంటుందని చెప్పవచ్చు. వారమధ్యంలో మీయింటికి మీ బంధుమిత్రులు విచ్చేసి మీ మనస్సుకు ఆనందాన్ని కలుగజేయగల్గుతారు.

### మిథునం

(మృగశిర 3 4. ఆర్ద్ర. పునర్వసు 1, 2, 3)

